విద్యార్థులకు అవగాహన

కెరమెరి, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని షీటీం ఇన్‌చార్జి సునీత అన్నారు. సోమవారం మండలంలోని గోయగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడ 'సతూ సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్‌లకు ఎవరైన గురి చేస్తే షీటీంను సంప్రదించాలన్నారు. అలాగే ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగాం వంటి వాటిని చాలా జాగ్రత్తగా వాడాలన్నారు. ఫొటోలు, వీడియోలు పోస్టు చేసే సందర్భంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయాలు తెలియజేయకూడదని సూచించారు. కార్యక్రమంలో భరోస సెంటర్ ఎస్సై తిరుమల, షీటీం సిబ్బంది విజయలక్ష్మి, హెచ్‌ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

కెరమెరి, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సూర్దాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సోమవారం ఎంపీడీవో అమ్జద్ పాష పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్యదర్శి తరుణ్‌గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

రెబ్బెన, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియా సింగరేణి సేవా సమితి ద్వారా మాతా రీసెర్చ్ సెంటర్ హైదరాబాద్ డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో గోలేటి టౌన్‌షిప్‌లో సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన ఆయుర్వేద శిబిరానికి స్పందన లభించింది. ఎస్‌ఓటు జీఎం రాజమల్లు, కార్మికులు పరీక్షలు చేయించుకున్నారు.

జిల్లాలో పత్తి కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. దళారుల బారిన పడి రైతులు మోసపోకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తిని ముమ్మరంగా సేకరిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 18 కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేసి మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నారు.



వాంకిడి జిన్నింగ్ మిల్లులో సీసీఐ కొనుగోలు చేసిన పత్తి

సీసీఐ జోరు..

- 18 చోట్ల పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- మద్దతు ధరకు తీసుకుంటున్న అధికారులు
- పది రోజుల్లోనే రైతు ఖాతాల్లో సొమ్ము జమ

వాంకిడి, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) దూకుడు పెంచింది. 20రోజుల వ్యవధిలో ప్రభుత్వ మద్దతు ధరతో 6.68 లక్షల క్వింటాళ్ల పత్తి కొన్నది. ఈ ఏడాది నవంబరు చివరి వారంలో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభించింది. జిల్లాలో ప్రధాన పంటగా రైతులు ఏటా పత్తిసాగు అధికంగా చేస్తున్నారు.

జిల్లాలోని వివిధ మండలాల పరిధి లో అనువైన నేలలు కలిగి ఉండడంతో పాటు దిగుబ డులు ఆశాజనకంగా వస్తాయనే భావనతో రైతులు ఏటా పత్తి సాగుపై ఎక్కువ దృష్టి సారిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 3.5లక్షల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేస్తు న్నారు. ప్రస్తుతం పత్తితీయడం, విక్రయించడం జోరందు కున్నది. ఏటా సీసీఐ కేంద్రాల్లో పత్తికొనుగోలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో ప్రైవేట్ వ్యాపారులకు పత్తిని అమ్ముకొని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రైవేట్ వ్యాపారులు పెచ్చుపేరుతో, తూకంలో మోసాలకు పాల్ప డుతూ రైతుల కష్టార్జితాన్ని సొమ్ముచేసుకుంటున్నారు. ఈ ఏడాది సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోళ్ల ప్రారంభం కావడంతో రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

మార్కెటింగ్‌శాఖ పర్యవేక్షణలో..

ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు రైతులను ఆదు కుంటున్నాయి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఆధ్వర్యంలో జిల్లాలోని వాంకిడి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, రెబ్బెన, తదితర ప్రాంతాల్లో మొత్తం 18చోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. మర్కెటింగ్ శాఖ పర్యవేక్షణలో మిల్లుల్లో పత్తికొనుగోలు సజా వుగా సాగుతుంది. ప్రైవేటు మార్కెట్‌లో ఆశించిన ధర లేకపోవడంతో రైతులు సీసీఐ కేంద్రాలకు తెచ్చి పత్తిని విక్రయిస్తున్నారు. ప్రైవేట్ మార్కెట్ లో క్వింటాకు రూ.6,500నుంచి 6,700లకు పలుకు తున్నది. అదే సీసీఐద్వారా 8శాతం వరకు తేమ ఉన్న పత్తికి క్వింటాలుకు రూ. 7,521 చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. 8శాతం మించితే ధరలో కోత విధిస్తున్నారు. అమ్మిన వారంనుంచి పది రోజుల్లోగా నేరుగా రైతు ఆధార్ కార్డు లింకు ఉన్న బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ వుతున్నది. ఎకరా నికి 12 క్వింటాళ్ల మాత్రమే తీసుకోవాలనే నిబం ధన ఉంది. ఆన్‌లైన్‌లో పంట నమోదుకాని రైతు లు ఉంటే సంబందిత ఏఈవోలను సంప్రదించి పం ట నమోదు చేయించుకునే వెసులుబాటు ఉంది.

పత్తి విక్రయాలకు ఇబ్బందిలేదు..



సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంతో పత్తి విక్రయించడానికి ఇబ్బంది లేకుండా ఉంది. యేటా ప్రకృతి వైపరిత్యాలతో పత్తి పంట దిగుబడి తగ్గుతున్నది. దీని కి తోడు ప్రైవేట్ మార్కెట్‌లలో పత్తి విక్రయించడంతో తీవ్ర నష్టపోవాల్సి వస్తుంది. సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావడంతో పత్తిని వాంకిడి సీసీఐ కేంద్రంలో విక్రయించాను. వారంరోజుల్లో డబ్బులు బ్యాంకు అకౌంట్‌లో జమ అయినట్లు సెల్‌ఫోన్‌కు మెస్సేజ్ వచ్చింది. ఇంకా పత్తి తీయాల్సి ఉంది. ప్రైవేట్‌లో మద్దతు ధర రావడం లేదు. రైతులను సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఆదుకుంటున్నాయి.

\- గుర్నులే మెంగాజీ, రైతు

మొగిసిన గ్రూపు-2 పరీక్షలు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్‌దోత్రే

ఆసిఫాబాద్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించిన గ్రూపు-2 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాలలో 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పేపరు-3 పరీక్షలకు 4,393 మంది అభ్యర్థులకు గానూ 2,397 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పేపరు-4 పరీక్షకు 4,393 మందికి గానూ 2,395 మంది వచ్చారు. పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆది, సోమ వారలలో జరిగిన గ్రూపు-2 పరీక్షలు అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహించామని చెప్పారు. పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేసి విజయవంతం చేశామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్, పరీక్షల రీజినల్ కో ఆర్డినేటర్ లక్ష్మీరాజం పాల్గొన్నారు.



బందోబస్తు వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి

ఆసిఫాబాద్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): ఆశా వర్కర్‌ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి అన్నారు. ఆశా వర్కర్ల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బస్సు జాతా సోమవారం జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆరె సంక్షేమ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఫిబ్రవరి బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18వేల వేతనం నిర్ణయించాలని కోరారు. పీఎఫ్, ఈఎస్‌ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్, రిటైర్‌మెంట్, పదోన్నతులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సమావేశంలో బస్సుజాతా బృంద సభ్యులు బాలమణి, పద్మ, సాధన, గంగామణి, జిల్లా అధ్యక్షురాలు స్వరూప, సీఐటీయూ నాయకులు శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాపన్‌పేటలో బోనాలు

బెజ్జూరు, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలం లోని పాపన్‌పేట గ్రామంలో సోమవారం గ్రామస్థులు బోనాలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో బోనాలకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. అనంతరం మర్తిడి గ్రామానికి వెళ్లి ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సత్యనారాయణను సన్మానించారు. ప్రవీణ్‌కుమార్ వెంట బీఆర్‌ఎస్ నాయకులు శ్యాంరావు, సారయ్య, ఖాజమోయినోద్దీన్, తిరుపతి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

కాగజ్‌నగర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బైక్, ఆటో ఎదురెదురుగా ఢీ కొనటంతో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై డీకొండ రమేశ్ తన వాహనంలో క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. బైక్ నడిపిస్తున్న వరుణ్, సాత్విక్ తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. స్థానికంగా చికిత్సలు చేసిన అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చలికి గజ..గజ..



జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. దీంతో మనుషులే కాదు, జంతువులు సైతం వణికిపోతున్నాయి. పెంచికల్‌పేట మండలంలోని కొత్తగూడ గ్రామంలో సోమవారం చలి తీవ్రత తట్టుకోలేక వెచ్చదనం కోసం గేదెదూడ పక్కన కుక్క పిల్లలు నిద్రించడాన్ని స్థానికులు ఆసక్తిగా తిలకించారు. - పెంచికల్‌పేట

పొగమంచులో ప్రయాణం.. జరభద్రం..

దండేపల్లి, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): చలి పెరిగిపోయింది... రాత్రి 11 గంటల నుంచి మంచు కురుస్తోంది... ఇక ఉదయం పొగ మంచు కమ్ముకోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

పొగమంచుతో ప్రమాదాలకు కారణాలు ఇవే ..

- పొగమంచు సమయంలో అధికవేగంతో వాహనాలు నడపరాదు.
- దట్టంగా అలుముకున్న పొగమంచుతో రోడ్డు మార్గం కనిపించదు.
- రహదారులపై రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి.

వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవి..

- మంచు కురిసే సమయంలో వాహనాలు నడకపోవడం మంచిది.
- రహదారిపై మంచు తీవ్రత పెరిగితే సురక్షితమైన ప్రాంతంలో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి.
- కార్లు, ద్విచక్ర వాహనాలపై వీలైనంత తక్కువ దూరం ప్రయాణం చేస్తే ఎంతో మేలు.
- ఎదురుగా వస్తున్న వాహనాన్ని గుర్తించేలా హెడ్‌లైట్స్ ఆన్‌చేయాలి.

వణికిస్తున్న చలి

జిల్లాలో చలి పంజా విసురుతోంది. రాత్రి సమయాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. ఉదయం పొగ మంచు ఊపిరి ఆడనివ్వడం లేదు. జిల్లాలోని పలు మండలాల్లో 10 డిగ్రీల కంటే తక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ కేంద్రం అధికారులు చెబుతున్నారు.

- జిల్లాలో కనిష్ఠ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు
- సిర్పూర్(యు)లో 6.7 డిగ్రీలు
- ఉదయం వేళ అవస్థలు పడుతున్న ప్రజలు
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు



చలిమంట కాగుతున్న ఏజెన్సీ ప్రజలు

ఆసిఫాబాద్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రోజు రోజుకు చలి తీవ్ర పెరుగుతుంది. ఎక్కువ అటవీ ప్రాంతం, కొండలు, గుట్టలతో కూడుకొని ఉండడంతో రాష్ట్రంలో ఇతర జిల్లాలతో పోలిస్తే చలి ఎక్కువ ఉంటుంది. కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్(యు) మండలంలో సోమవారం 6.7 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. తిర్యాణి మండలంలో 7.2, కెరమెరిలో 7.3, వాంకిడిలో 7.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఒక వైపు అత్యధికంగా చలి నమోదు అవుతున్న వేళ ఉదయం సాయంత్రం మంచుతో రహదారులు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. జిల్లాలో రహదారులపై మంచు ఎక్కువగా ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మంచిర్యాల, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలం తపాల్‌పూర్‌లో సోమవారం 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో 8.5, కోటపల్లి మండలం దేవులవాడలో 8.9, భీమారం మండల కేంద్రంలో 8.9 జైపూర్ మండలంలో 9.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

రానున్న రోజుల్లో..

రానున్న మూడు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అవసరమైతే రాత్రి పూట బయట తిరగాలని సూచిస్తున్నారు. ఆస్త మా ఉన్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం ఇంటింటా దగ్గు, జ్వరాలు ప్రబలుతున్నాయని చెబుతున్నారు. పిల్లలతో పాటు వృద్ధులు చలి తీవ్రతకు ఇబ్బందులు పడుతున్నారు. చలి వాతావరణంలో పిల్లలపై ఎక్కువగా వైరల్ ఇన్‌ఫెక్షన్లు దాడి చేసే ప్రమాదం ఉంది. ముఖ్యంగా హైపోథెర్మియా (శరీరం చల్లబడడం)తో సమస్యలు వస్తాయి. మొదట జలుబు సోకి తర్వాత వైరస్‌లతో న్యుమోనియా, ఫ్లూ లాంటివి అధికమ వుతాయి. కొన్ని సందర్భాల్లో ఆరోగ్యం విషమించే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. చలికాలంలో పిల్లలకు ఆకలి సైతం మందగిస్తుంది. దీంతో వారు మరింత నీరస పడిపోతారు. పెదాలు పగిలి మంటతో బాధపడుతారు.

వృద్ధుల్లోనూ..

వృద్ధులపై చలి ప్రభావం ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. మొదట ముక్కు కారడం కనిపిస్తుంది. దీన్ని అప్పర్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్ అంటారు. ఇది ఎక్కువైతే ముక్కును దాటి ఊపిరితిత్తుల్లోకి చల్ల గాలి వెళితే వాయునాళాలు కుంచించు కుపోతాయి. దీని వల్ల శ్వాస ఇబ్బందితో పాటు దగ్గు తీవ్రమ వుతుంది. ఇన్‌ఫెక్షన్ లోపలికి చేరితే కనీసం రెండు నుంచి మూడు నెలలు ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చల్లటి నీరు, చల్లగి గాలి, దుమ్ము లోపలికి చేరకుండా నివారించాలి. ఈ సీజన్‌లో ఆస్తమా ఉన్న వారు చలిబారిన పడితే అది మరింత ఎక్కువ వ తుంది. కొన్ని బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు కూడా దాడి చేసే ప్ర మా దం ఉందని హెచ్చరిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది కలిగినా సొంత వైద్యం చేసుకోకుండా ఆస్పత్రులకు వెళ్లాలని సూచిస్తున్నారు. జాగ్రత్తలు తీసుకుంటే మేలని చెబుతన్నారు.

పత్తా లేని ఫసల్ బీమా

- అమలుకు నోచుకోని కేంద్ర పథకం - ప్రకృతి విపత్తులకు నష్టపోతున్నరైతులు

ఆసిఫాబాద్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఫసల్ బీమా రైతులకు దక్కడం లేదు. ప్రకృతిని నమ్మి పంటలు సాగు చేస్తున్న రైతన్నలకు భరోసా లేకుండా పోతుంది. ఆరుకాలం కష్ట పడి సాగు చేసిన పంటలు విపత్తుల కారణంగా నష్ట పోతున్నా ప్రభుత్వాలు మాత్రం రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు మృతి చెందితే రైతు బీమాను అమలు చేసి కుటుంబాన్ని ఆదుకుంటున్నారు. కానీ రైతు సాగు చేసిన పంటలకు నష్టం వాటిల్లితే మాత్రం సహాయం అందించే దాఖలాలు లేకుండా పోయాయి. కేంద్ర ప్రభుత్వం రైతులు సాగు చేసిన పంటలకు (పీఎం ఎఫ్‌బీవై) పథకాన్ని అమలు చేస్తుం డగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం పథకంలో లోపాలున్నాయని పక్కన పెట్టింది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బీమ పథకాన్ని పునరుద్ధరించనున్నట్లు వెల్లడించిన ఇప్పటి వరకు క్షేత్ర స్థాయిలో స్పష్టత లేకుండా పోయింది. ప్రకృతి వైపరీత్యాలతో నష్ట పోయే రైతులను ప్రభుత్వం పంటలకు బీమా కల్పించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

పరిహారం దక్కక..

కేంద్ర ప్రభుత్వ ప్రయోజిత ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎం ఎఫ్‌బీవై) పథకం రాష్ట్రంలో అమలులో లేకపోవడంతో రైతులకు అటు ప్రభుత్వం నుంచి ఇటు బీమా కంపెనీల నుంచి సకాలంలో పరిహారం దక్కడంలేదు. ఈ ఏడాది వానకాలం సీజన్‌లోనే బీమా పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటి వరకు క్షేత్ర స్థాయిలో స్పష్టత కొరవడింది. జిల్లాలో జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో పత్తి, కంది, ఇతర పంటలు దెబ్బతిన్నాయి. జిల్లా వ్యాప్తంగా 5,500 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. కాగా జిల్లాలో సుమారుగా 10వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు తెలుస్తోంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఫసల్ బీమా లేక పోవడంతో ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి పంట నష్టం జరిగిన ప్పుడల్లా అన్నదాతలు ఆర్థికంగా చితికి పోతున్నారు.

పంటలకు బీమా సౌకర్యం కల్పించాలి..



రైతులు సాగు చేస్తున్న పంటలకు ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించాలి. రైతులు ఆరుకాలం కష్ట పడి అప్పులు తెచ్చి పంటలు సాగు చేస్తే విపత్తుల కారణంగా నష్టం వాటిల్లుతుంది. రైతులు సాగు చేసిన పంటలకు ప్రభుత్వం ప్రీమియం చెల్లించి బీమా కల్పిస్తే రైతులకు భరోసా కలుగుతుంది.

\- పుల్గం పోశం, రైతు

- ఎనిమిదేళ్ల క్రితం..

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫిబ్రవరి 18, 2016న ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ప్రీమియం చెల్లించిన రైతులకు బీమా కంపెనీలు స్వల్ప నష్టపరిహారం చెల్లించడం పరిహారం చెల్లింపుల్లో ఆలస్యం తదితర కారణాలతో 2019లో అనేక రాష్ట్రాలు పథకం నుంచి నిష్క్రమించాయి. ఇందులో భాగంగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడ పథకంలో లోపాలున్నాయంటూ ఫసల్‌బీమా యోజన పథకాన్ని పక్కన పెట్టింది. అప్పటి నుంచి రాష్ట్రంలో పంట బీమా అమలు కావడంలేదు. ఏటేటా వరదల కారణంగా అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నా పంట పరిహారం అందడం లేదు. ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వానకాలంలో సీజన్‌లోనే ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించినా వివిధ కారణాల వల్ల జాప్యం జరిగింది. బీమా విషయంలో ప్రభుత్వం చర్చల దశలోనే ఉంది. దీంతో తాజాగా వచ్చిన వరదలతో రైతులకు మరోసారి పంట నష్టం జరిగి ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగిలింది. ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకోకపోవడంతో ఈ ఏడాది కూడా అందని దుస్థితి నెలకొంది.




వరదనీటిలో మునిగిన పంట(ఫైల్)

- దిగుబడులు తగ్గి..

రైతులు సాగు చేస్తున్న పంటలు ప్రకృతి వైపరీత్యాలు, పంట తెగుళ్ల కార ణంగా పంటల దిగుబడి తగ్గి రైతులు నష్ట పోతు న్నారు. జిల్లాలో ఏటా అతి వృష్టితో రైతాంగం తీవ్రంగా పంటలు నష్టపోతున్నారు. గత మూడేళ్లుగా వానకాలం సీజన్‌లో అధిక వర్షాలు కురువడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. 2021-22 వానకాలం సీజన్‌లో కురిసిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా 35వేల ఎకరాలలో పంట నష్టం వాటిల్లింది. 2022-23 వర్షకాలం సీజన్‌లో 48వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఈ ఏడాది ఇప్పటి వరకు కురిసిన వర్షాలకు సుమారుగా 10వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో ఇసుక మేటలు ఏర్పడి రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వాలు చర్యలు తీసుకోక పోవడంతో రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

చింతలమానేపల్లి, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): చింతలమానేపల్లి మండలం గంగాపూర్ చెందిన మహిళకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం బీజేపీ నాయకులు అందజేశారు. గంగాపూర్‌కు చెందిన గోలేటి పుష్పలత అనే మహిళ అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స చేసుకోగా ఆమెకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.37వేల చెక్కు మంజూరైంది. దీంతో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ఆదేశాలతో బీజేపీ మండల నాయకుడు చాప్లె సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులు ఆమె ఇంటికెళ్లి అందజేశారు. ప్రభుత్వం ఆనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు ఇబ్బంది పడకుండా చేయూతనిస్తోందని చెప్పారు. బాధితులు సద్వినియోగం చేసుకోవాని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నికాడి హరీష్, దండికె బాపు, ఇప్ప ప్రశాంత్, డబ్బుల రమేష్, డబ్బుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను సోమవారం మాజీ జడ్పీటీసీ పాల్వాయి సుధాకర్, బీజేపీ మండల అధ్యక్షుడు మధుకర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన రమేష్, ఎల్లూరు గ్రామానికి చెందిన మహేష్, కొమ్ముగూడ గ్రామానికి చెందిన పుల్లయ్య లలిత, అగర్‌గూడ గ్రామానికి చెందిన తిరుపతిలకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఆనారోగ్య బాధితులకు ప్రభుత్వం సాయం అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజన్న, రాజేష్, నగేష్, బీమయ్య, మహేష్, గోపాల్, శోభన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పులి దాడి బాధితుడికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలి

-బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్‌కుమార్

సిర్పూరు(టి), డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): సిర్పూరు(టి) మండలం దుబ్బగూడ గ్రామానికి చెందిన రైతు సురేష్‌పై పులి దాడి చేయగా ఆయన కుటుంబానికి ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన సంఘటన వివరాలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆయన కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం కారిడార్ అటవీ ప్రాంతంతో, కుమురం భీం జిల్లాలోని ఆనుకొని ఉన్న గ్రామాల రైతులకు ఇన్సురెన్స్ బీమా వర్తింప చేయాలన్నారు. కాగజ్ నగర్ మండలంలో నజ్రూల్‌నగర్‌లో పులిదాడిలో మృతి చెందిన లక్ష్మి కుటుంబ సభ్యులను ఆదుకోవాలన్నారు. అనంతరం నవేగాం గ్రామంలో జరుగుతున్న దత్తాత్రేయ పూజల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో సిర్పూరు(టి) సాయి దేవాలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సిర్పూరు తాలుకా బీఆర్ఎస్ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, అస్లాంబీన్ అబ్దుల్లా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ చాంద్, వాయిస్ హుస్సెన్, తదితరులున్నారు.

ఫిట్స్‌తో బాలుడి మృతి

హాజీపూర్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడిపేట గ్రామానికి చెందిన మాడుగుల రుద్వేద(4) ఇంటి ఎదుట ఆడుకుంటుండగా ఫిట్స్ వచ్చి కింద పడ్డాడు. వెంటనే మంచిర్యాలలోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తండ్రి సురేందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

హాజీపూర్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఎస్ఐ సురేష్ అన్నారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి అల్లాడి ఆశాజ్యోతి ఈ నెల 12న హైదరాబాద్‌లోని బంధువుల ఇంట్లో జరిగే గృహ ప్రవేశానికి వెళ్లింది. ఈ నెల 15న రాత్రి 9 గంటల ప్రాంతంలో ఇంటికి తిరిగి రాగా, తాళం పగులగొట్టి ఉంది. గుర్తు తెలియని దొంగలు డ్రెస్సింగ్ టేబుల్ లాకర్‌లో గల 111.5 గ్రాముల బంగారు, 35 గ్రాముల వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఆశాజ్యోతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

కొండచిలువను పట్టుకున్న అధికారులు

చెన్నూరు, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని శివలింగాపూర్ గోశాలలో అటవీశాఖ అధికారులు సోమవారం కొండచిలువను పట్టుకున్నారు. షెడ్డులోకి కొండచిలువ దూరి కోళ్లను తింటుందని గోశాల నిర్వాహకుడు సత్యనారాయణరెడ్డి ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు. డిప్యూటీ రేంజ్ అధికారి ప్రభాకర్, బేస్ క్యాంపు వాచర్ అశోక్ సాయంతో కొండ చిలువను పట్టుకొని సమీప అటవీ ప్రాంతంలో వదిలి పెట్టారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

కాసిపేట, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): చిన్న ధర్మారం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో పేకాడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసి ఆరుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి 13వేల 220 రూపాయల నగదు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. టాస్క్‌ఫోర్స్ సీఐ రాజ్‌కుమార్, ఎస్ఐ, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి



ఎంపీడీవో ప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న సిబ్బంది

దండేపల్లి, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): ఏళ్ల తరబడి చాలీచాలని వేతనంతో పని చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగుల శ్రీధర్ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఉపారపు దినేష్‌లు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి మంగళవారం హైదరాబాద్‌లో తలపెట్టే ధర్నా కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని సోమవారం ఎంపీడీవో ప్రసాద్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి పంచాయతీ సిబ్బంది వేతనాలు చెల్లించాలన్నారు. జీవో నెం 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిలన్నింటిని కొనసాగించాలన్నారు. జీవో నెం 60 ప్రకారం వేతనాలు కేటగిరీల వారీగా చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రతతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5లక్షలు చెల్లించాలన్నారు. ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. కారోబార్ సంఘం గౌరవ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్, సంఘం ప్రధాన కార్యదర్శి నల్ల ప్రసాద్, నాయకులు సుజిత్, రాజలింగు, ధర్మయ్య, సుదర్శన్, సతీష్‌మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు వద్ద జర పదిలం...



కల్వర్టు వద్ద కూలిన రక్షణ గోడ

దండేపల్లి, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని తానిమడుగు గ్రామ సమీపంలోని 30వ డిస్ట్రిబ్యూటరీ కాలువ వద్ద కల్వర్టు రక్షణ దిమ్మెలు లేక ప్రమాదకరంగా మారింది. గమనించకుండ ప్రయాణిస్తే కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. నిత్యం ఈ రోడ్డు మీదుగా అనేక వాహనాలు వెలుతాయి. ఏ కొంచెం ఆదమరిచిన డిస్ట్రిబ్యూటరీ కాల్వలో పడిపోవడం ఖాయం. ప్రమాదం జరగముందే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రక్షణ గోడలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

కాలువలు ఇలా... నీరు పారేదెలా..



పిచ్చిమొక్కలతో కాలువలో నిండిన 30వ డిస్ట్రిబ్యూటరీ కాలువ



తానిమడుగులో 30వ డిస్ట్రిబ్యూటరీ కాలువ సిమెంట్ లైనింగ్‌కు పడిన పెద్ద బుంగ

- శిథిలావస్థలో 30వ డిస్ట్రిబ్యూటరీ కాలువలు
- సాగు నీరందక రైతులకు ఇబ్బందులు

దండేపల్లి, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్ ముగు స్తోంది... యాసంగి సీజన్ ప్రారంభం కానుంది. దండేపల్లి మండలంలోని పలు డిస్ట్రిబ్యూటరీ, ఉప కాలువలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందడం లేదు. ప్రధాన, డిస్ట్రిబ్యూటరీ కాలువలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా తానిమడుగు, నెల్కివెంక టాపూర్ 30వ డిస్ట్రిబ్యూటరీ కాలువ కింది వరకు ఉన్న డిస్ట్రిబూట్యరీ, ఉప కాలువలు శిథిలమయ్యాయి. కాలువ సిమెంట్ లైనింగ్ దెబ్బతిని సైడ్ వాల్ కూలిపోయాయి. పిచ్చి మొక్కల, చెత్తచెదారం, రాళ్లతో నిండి సాగునీరు అందడం లేదని రైతులు పేర్కొంటున్నారు. 30వ డిస్ట్రిబ్యూటరీ కాలువలు తానిమడుగు నుంచి మొదలు నెల్కి వెంకటాపూర్ వరకు అక్కడక్కడ సిమెంట్ లైనింగ్ దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డా అధికారులు పట్టించుకోవడం లేదు. ఆయకట్టు చివరి రైతాంగానికి సాగు నీరు అందక యేటా పంటలు ఎండి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న కాలువలకు మరమ్మతులు చేపట్టి ఆయకట్టు చివరి వరకు సాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు కోరుతున్నారు.



వెంకటాపూర్ శివారులో 30వ డిస్ట్రిబ్యూటరీ కాలువ సిమెంట్ లైనింగ్ పూర్తిగా చెడిపోయిన దుస్థితి

కాలువల మరమ్మతుకు కృషి..

-వెంకటేశం, నీటి పారుదల శాఖ డీఈ

నెల్కివెంకటాపూర్ తానిమడుగు 30వ డిస్ట్రిబ్యూటరీ కాలువ, ఉప కాలు వల మరమ్మతులకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. నిధులు మంజూరు కాగానే మరమ్మతులు, పేరుకపోయి చెత్తచెదారం, పిచ్చి మొక్కలను తొలగిస్తాం. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి కృషి

- డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు



కాంగ్రెస్ నాయకులకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి సుగుణక్క అన్నారు. కలెక్టరేట్ ఎదుట ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపడుతున్న దీక్షలు సోమవారం నాటికి ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఉద్యోగులను క్రమబద్ధీకరించి పేస్కేల్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అసెంబ్లీ సమావేశాల వల్ల కొంత ఆలస్యమైనా త్వరలో ఎస్ఎస్ఏ ఉద్యోగులకు తీపి కబురు అంది స్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చరణ్, నాయకులు అసద్, రఫీక్, రమేష్, ఎస్ఎస్ఏ ఉద్యోగులు శృతిక మోహన్, నాగసుధ, తుకారాం, సంతోష్, అరుణ, మీనా, అనూప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుల సమస్యలు పరిష్కరించాలి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు

ఆసిఫాబాద్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): ఫిర్యాదుదారుల సమస్యలను చట్ట ప్రకారం వెంటనే పరిష్కరించాలని ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు అధికారులను సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి సంబంధిత పోలీసుస్టేషన్ల సీఐ, ఎస్సైలకు ఫోన్‌లో మాట్లాడారు. సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి సమస్యలు ఉన్నా చట్ట పరిధిలో పరిష్కరించుకునేందుకు యత్నించాలని సూచించారు.

నేడు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్‌రూరల్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గిరిజన క్రీడా పాఠశాలలో మంగళవారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసి యోషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొట్నాక విజయ్‌కుమార్, సట్ల శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22న నాగర్‌కర్నూల్‌లో నిర్వహించే పదో తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల కోసం జిల్లా జట్టును ఎంపిక చేయనున్నామని పేర్కొన్నారు. ఆయా మండలాల నుంచి అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా పీడీ, పీఈటీలు చర్యలు తీసుకోవాలని కోరారు.

రేపు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా విద్యా మహాసభ

కాగజ్‌నగర్ టౌన్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): జిల్లా టీఎస్‌యూటీఎఫ్ విద్యా మహాసభ కాగజ్‌నగర్‌లోని పద్మశాలి భవనంలో బుధవారం నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి హాజరు కానున్నారని తెలిపారు. ఈ సభలో విద్యారంగ సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయ సమస్యలు, భవిష్యత్తు కార్యాచరణ తదితర విషయాలు చర్చించనున్నామని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ మహాసభకు జి ల్లా, మండలాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు, విద్యాభి మానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ఆసిఫాబాద్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఐదో మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందురావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణంలోని పద్మశాలి భవనంలో ఐదో మహాసభలను నిర్వహించనున్నామని తెలిపారు. ఈ మహాసభలకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావరవి, రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభలకు సంఘ బాధ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ధ్యేయమని తెలిపారు.



షార్ట్ ఫైరర్లకు వెబ్ కౌన్సెలింగ్

శ్రీరాంపూర్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలకు చెందిన షార్ట్ ఫైరర్లకు పోస్టింగ్ కోసం సోమవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. 48 మంది హాజరై తమ అభిప్రాయాల మేరకు ఆప్షన్లు ఎంపిక చేసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీజీఎం(పర్సనల్) రాజేశ్వర్, డీజీఎం(ఐఈడీ) చిరంజీవులు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ దేవేందర్ రెడ్డి, సీనియర్ పీవో కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

అదనపు బొగ్గు ఉత్పత్తి సాధించాలి



మాట్లాడుతున్న ఎస్‌వోటూ జీఎం విజయప్రసాద్

మందమర్రి టౌన్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): ఏరియాకు నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను అధిగమించి అదనపు బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఎస్‌వోటూ జీఎం విజయప్రసాద్ అన్నారు. కేకే ఓసీని సోమవారం మల్టీ డిపార్టుమెంట్ సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంస్థలో భూగర్భ, ఓసీల్లో యంత్రాల ద్వారా అధిక ఉత్పత్తి సాధించాలని, యంత్రాల పని తీరును సద్వినియోగం చేయాలన్నారు. సంస్థలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం పెద్ద ఎత్తున కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, కేకే ఓసీ ప్రాజెక్టు అధికారి మల్లయ్య, ఐఈడీ డీజీఎం రాజన్న, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డీజీఎం ఎఫ్ అండ్ ఏ ప్రసాద్, డీజీఎం ఈ అండ్ ఎం వెంకరమణ, సంక్షేమాధికారి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు రావడం అభినందనీయం



మాట్లాడుతున్న రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ శ్రీనివాస్‌రావ

మందమర్రి టౌన్, డిసెంబర్16(ఆంధ్రజ్యోతి): కేకే 5 గనికి రక్షణ వారోత్సవాల్లో రీజియన్, ఓవరాల్, ఏరియా స్థాయిల్లో బహుమతులు రావడం అభినందనీయమని రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ ఐఆర్‌పీఎం శ్రీనివాస్‌రావు అన్నారు.ఏరియాలోని కేకే 5 గనిలో సోమవారం రక్షణ వారోత్సవాల్లో భాగంగా రక్షణ తనిఖీ బృందం సందర్శించింది. మందమర్రి జీఎం దేవేందర్ మాట్లాడుతూ రక్షణే ప్రథమం. రక్షణే ఎల్లప్పుడు అనే నినాదం ఎప్పుడు విస్మరించవద్దని, ప్రమాద రహిత బొగ్గు ఉత్పత్తే యాజమాన్య ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో మందమర్రి ఏరియా ఏఎస్‌వో రవిందర్, కేకే 1 గ్రూపు ఏజెంట్ రాందాస్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనా రాయణ, కేకే 5 గని మేనేజర్ ప్రవీణ్, సంక్షేమాధికారి మాస్కుల కార్తిక్, రక్షణాధి కారి రమేష్‌తో పాటు రక్షణ కమిటీ సభ్యులు డేవిడ్, పోషమల్లు పాల్గొన్నారు.

అవార్డుల్లో కేకే 5 గని మేటి

మందమర్రి టౌన్, డిసెంబర్ 16(ఆంధ్రజ్యోతి) : భూగర్భ గనుల్లో ఉత్పత్తి, రక్షణ విభాగంలో కేకే 5 గని మేటి అని మందమర్రి జీఎం దేవేందర్ తెలిపారు. 2023లో రక్షణ వారోత్సవాల్లో భాగంగా సింగరేణి వ్యాప్తంగా 03 రక్షణలో ఓవరాల్‌గా కేకే 5 గని మొదటి బహుమతి సాధించగా అవార్డును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా యాక్సిడెంటల్ ఫ్రీ పర్సన్‌గా కోల్ కట్టర్ అంజయ్యకు కూడా బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌పీఎం జీఎం శ్రీనివాసరావు, కేకే 1 గ్రూపు ఏజెంట్ రాందాస్, ఏఎస్‌వో రవిందర్, గని రక్షణాధికారి రమేష్, సంక్షేమాధికారి మాస్కుల కార్తిక్, బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సోముశెట్టి రాజేషం, పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, గని ఇన్‌చార్జి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావంతోపని చేస్తేనే అభివృద్ధి

మందమర్రి టౌన్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): అదనపు ఉత్పత్తికి అంకిత భావంతో పని చేస్తేనే సంస్థ అభివృద్ధి సాధ్యమని జీఎం దేవేందర్ అన్నారు. ఏరియాలోని కేకే ఓసీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎండీ బలరాం ఆదేశాల మేరకు ఉత్పత్తి పెంపుదల కోసం సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో కంపెనీ రోజువారీ ఉత్పత్తి లక్ష్యాలను వివరిస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఎస్‌వోటూ జీఎం విజయ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, ఆయా విభాగాల అధికారులు రాజన్న, కేకే ఓసీ ప్రాజెక్టు అధికారి మల్లయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి పురోగతికి సహకరించాలి

శ్రీరాంపూర్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): సింగరేణి పురోగతికి ఉద్యోగులు సహకరించాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం సూర్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన ఏరియాలోని గనులు, విభాగాల అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు, విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎస్ఓ టు జీఎం ఎన్. సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, ఏజెంట్లు రాజేందర్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, డీజీఎంలు చిరంజీవులు, ఆనంద్ కుమార్, రాజేశ్వర్, లా అధికారి శిరీషా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణలో పాల్గొనాలి

జైపూర్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికులు తమ హక్కుల కోసం ముఖ్యమంత్రికి పంపే సంతకాల సేకరణలో పాల్గొనాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. ఐకే 1ఏ గనిపై సోమవారం మాట్లాడారు. సొంతింటి, అలవెన్సులపై ఐటీ మాఫీ, మారుపేర్ల మార్పు, సీబీఎస్ఈ సిలబస్‌పై ముఖ్యమంత్రి నెరవేర్చే విధంగా సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందని, కార్మికులు పెద్ద ఎత్తున పాలుపంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిరికొండ శ్రీనివాస్, గుల్ల బాలాజీ, అంబాల శ్రీనివాస్, తదిత రులు పాల్గొన్నారు.

ఉద్యోగులు స్వీయరక్షణపై దృష్టి సారించాలి

శ్రీరాంపూర్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు తమ స్వీయరక్షణపై దృష్టి సారించాలని తనిఖీ కమిటీ చైర్మన్ డి బైద్య అన్నారు. 55వ రక్షణ పక్షోత్సవాలను సోమ వారం ఆయన ఓసీపీలో ప్రారంభించి మాట్లా డారు. సంస్థలో ఎస్ఓపీ, ఎఎస్ఎంపీలను తప్పనిసరిగా పాటించాలన్నారు. బెల్లం పల్లి రీజియన్ జీఎం(రక్షణ) రఘుకుమార్ మాట్లాడుతూ, ప్రాథమిక రక్షణ సూత్రాలను ఉద్యోగులు పాటించాలన్నారు. ప్రతి నిమిషం అప్రమత్తతతో వ్యవహరిం చాలని కోరారు. కార్యక్రమంలో ఓసీపీ పీవో శ్రీనివాస్, ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎం. కొమురయ్య, ఉప ప్రధా న కార్యదర్శి సమ్మయ్య, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- రక్షణ కమిటీ చైర్మన్ జీఎం (పర్యావరణం) బి సైదులు ఆధ్వర్యంలో ఆ ర్కే 6 గనిని తనిఖీ చేశారు. ప్రమాద రహిత ఉత్పత్తి సాధించడంపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదా, గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, మేనేజర్ తిరుపతి, ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు గని రక్షణాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేషన్ కార్డుల జారీకి
మార్గం సుగమం...

5వ పేజీ తరువాయి

జిల్లాలో 15వేల పైచిలుకు దరఖాస్తులు...

జిల్లాలో రేషన్ కార్డుల కోసం 15వేల పై చిలుకు దరఖాస్తులు వచ్చాయి. వాటిని జిల్లా అధికారులు ప్రభుత్వానికి పంపించారు. ఆ తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం, పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చైర్మన్‌గా, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజ నర్సింహా సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఉప సంఘం అర్హులైన వారికి రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసింది. 2023 డిసెంబరు 2వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసింది. ప్రస్తుతం లైన్ క్లియర్ కావడంతో దరఖాస్తుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డులు లేక మార్చి 1 నుంచి అమల్లోకి వచ్చిన రూ.500కే సబ్సిడీ వంట గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం పొందలేక పోతున్నారు. రేషన్‌కార్డు ఆధారంగా రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేయగా, కార్డులు లేని వారికి రుణమాఫీ కాలేదు. రేషన్ కార్డు ఉంటే అందరితో పాటు తమకు కూడా రుణమాఫీ అయ్యేదనే అభిప్రాయాలు రైతుల నుంచి వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం మంత్రి ప్రకటనతో లైన్ క్లియర్ కాగా, ఇప్పటికైనా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు కొత్త దరఖాస్తులు స్వీకరించాలని ప్రజలు కోరుతున్నారు.

క్రీడా సమాచారం

బాక్సింగ్ క్రీడపై యువత ఆసక్తి



ఎంపికైన క్రీడాకారులతో పాదం రవీందర్ తదితరులు

శ్రీరాంపూర్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): బాక్సింగ్ క్రీడపై యువత ఆసక్తి చూపుతోందని జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పాదం రవీందర్, సెలక్షన్ కమిటీ చైర్మన్ నిట్టూరి మైసూర్ అన్నారు. క్రిష్ణకాలనీ శివాలయం మైదానంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్, సీనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్, సెలక్షన్స్ పోటీలకు వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతీ మండలంలో బాక్సింగ్ క్రీడకు పేరు తీసుకువస్తామని తెలిపారు. తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 20వ తేదీ నుంచి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మంథని మల్లేష్, అంగిడి రాజేశ్, పంబాల ఎర్రన్న, రాజు నాయక్, మహేందర్, బరపటి మారుతి, జగత్‌సాయి, శ్రీకాంత్, సందీప్, రంజిత్, తిరుపతి పాల్గొన్నారు.

రేపు జూనియర్స్ కబడ్డీ ఎంపిక పోటీలు

శ్రీరాంపూర్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 18న మంచిర్యాల బాలుర ఉన్నత పాఠశాలలో జూనియర్స్ కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి రాంచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన బాలికలు ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు హకీంపేటలోని క్రీడా పాఠశాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారని తెలిపారు. బాలురు ఈ నెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జనగామలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ట్రినిటీ హైస్కూల్ పీఈటీ రవీందర్‌కు రిపోర్టు చేయాలని, వివరాలకు 9963719719లో సంప్రదించాలని కోరారు.

సీఎం కప్ క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ రాజారమేష్

బెల్లంపల్లి, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి) : సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. అథ్లెటిక్స్, గేమ్స్ విభాగంలో 16 మెడల్స్ సాధించారు. 7 గోల్డ్ మెడల్స్, 4 సిల్వర్ మెడల్స్, 5 బ్రాంజ్ మెడల్స్‌ను సాధించారని పాఠశాల డైరెక్టర్ రవిప్రసాద్, ప్రిన్సిపాల్ యం. రాజా రమేష్‌లు తెలిపారు.

కంటైనర్ హోమ్స్





బెల్లంపల్లిలోని కంటైనర్ హౌజ్‌లో నిర్వహిస్తున్న రెస్టారెంట్

- రెస్టారెంట్లు, వ్యవసాయ క్షేత్రంలో వినియోగం
- ఆధునిక హంగులు.. అన్ని వసతులతో...

బెల్లంపల్లి, డిసెంబర్ 16 (ఆంధ్రజ్యోతి) : ఇల్లు, ఆఫీస్, గెస్ట్ హైజ్ ఇలా ఏ నిర్మాణం చేయాలన్నా పునాదుల నుంచి మొదలు పూర్తయ్యే వరకు ఎన్నో వ్యయ ప్రయాసాలు ఉంటాయి. అభి రుచికి తగినట్లు నిర్మించున్నప్పటికి వేరే ప్రదేశానికి తీసుకెళ్లలేం. అయితే ఇదంతా గతం. ఇప్పుడు సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. ఇల్లు, కార్యాలయం, దుకాణం, రెస్టారెంట్ ఇలా ఏదైనా సరే కంటైనర్ హోమ్స్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు.

కంటైనర్స్ హోం ట్రెండ్..

జిల్లా కేంద్రంతో పాటు పలు పట్టణాల్లో రహదారుల పక్కన ఇటీవల ఏర్పాటు చేస్తున్న రెస్టారెంట్లు, టీ పాయింట్లకు, వివిధ హోటళ్లకు కంటైనర్ హౌజ్‌లను వినియోగిస్తున్నారు. ఏసీ సౌక ర్యంతో పాటు లైటింగ్, ఇంటీరియల్ డెకరేషన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఒక వేళ వీరి వ్యాపారం నడవకపోతే ఇతర ప్రాంతా నికి తీసుకెళ్లే అవకాశం ఉండడంతో కంటైనర్ హౌజ్‌లపై ఆసక్తి చూపుతున్నారని వ్యాపారులు పేర్కొంటున్నారు. దాదాపు 3 లక్షల నుంచి 15 లక్షల వరకు కంటైనర్ హౌజ్‌లు అందుబా టులో ఉంటున్నాయి. వీటిని హైదరాబాద్ నుంచి ఇక్కడకు తీసుకు వచ్చి హోటళ్లు, రెస్టారెంట్లు, టీ పాయింట్లను ఏర్పాటు చేస్తు న్నారు. కొందరు రైతులు వారి వ్యవసాయ క్షేత్రాల్లో ఏర్పాటు చేసుకుంటున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లిన రైతులు సేదతీరడానికి, ఇతర వస్తువులను నిలువ ఉంచుకోవడానికి మరికొందరు ఫాం హౌజ్ ట్రెండ్‌లో భాగంగా వీటిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఏకంగా ఇటీవల కంటైనర్ హౌజ్‌లు ఏర్పా టు చేస్తూ బర్త్‌డే, గెట్ టూ గెదర్, ఇతర ఈవెంట్లకు కిరాయికి సైతం ఇస్తున్నారు. ఇందులో బర్త్‌డే కేక్ కట్ చేయడానికి ఏర్పాటు చేసి ఏసీతోపాటు పార్టీ చేసుకునే వీలుగా సోఫాలు, కుర్చీలను ఏర్పాటు చేస్తున్నారు. రోజుకు వెయ్యి నుంచి 2500 వరకు కిరాయి తీసుకుంటున్నారు.



అన్ని వసతులతో ఆకట్టుకునేలా...

జిల్లాలో కొందరు రైతులు వారి వ్యవసాయ క్షేత్రాల్లో, రియల్ వెంచర్లలో కార్యాలయానికి, మరి కొందరు రెస్టారెంట్లు, హోటల్లు, టీ పాయింట్లను ఏర్పాటు చేసుకోవడానికి రెడిమేడ్ కంటైనర్‌లను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇందులో అభిరుచికి తగినట్లు అధునాతన సౌకర్యాలు ఉంటున్నాయి. ఈ కంటై నర్ లలో 1బీహెచ్‌కే, 2 బీహెచ్‌కే, జి ప్లస్ వన్, షాపులు, ఆఫీ సులు లాంటి కంటైనర్ హౌజ్‌లో కిచెన్, లివింగ్ రూం, బెడ్ రూంతో పాటు వాష్‌రూమ్స్, ఏసీ తదితర ఏర్పాట్లతో ఉంటున్నాయి.

వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసుకున్నా...

- దాసరి రఘు, బెల్లంపల్లి



హైదరాబాద్ నుంచి కంటైనర్‌ను తీసుకువచ్చి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసుకున్నా. తోట పనుల అనంతరం ఇందులో సేదతీరుతాను. ఇతరులు ఎవరైనా నన్ను కలవడానికి వచ్చిన సమయంలో ఇందులో కూర్చొని మాట్లాడుకోవడానికి వీలుం టుంది. వ్యవసాయం చేయడానికి సంబంధించిన వస్తువులను ఇందులో భద్రపర్చుకోవచ్చు. అన్ని వసతులు ఉండడంతో ఆసక్తి చూపి ఏర్పాటు చేసుకున్నాను.

పార్టీలు, ఈవెంట్లకు ఆసక్తి చూపుతున్నారు....

- ఆదర్శ్, బెల్లంపల్లి



నాకు ఉన్న స్థలంలో నేను కంటైనర్ హౌజ్‌ను ఏర్పాటు చేశాను. ఇది బర్త్‌డే పార్టీలకు, ఇతర ఈవెంట్లకు కిరాయికి ఇస్తున్నాను. చాలా మంది యువత ఆసక్తి చూపుతున్నారు. కంటైనర్ హౌజ్‌లో అన్ని వసతులు ఏర్పాటు చేయడంతో చాలా మంది వారు పార్టీల సెలబ్రేషన్స్‌కు కిరాయి తీసుకుంటున్నారు. కంటైనర్ హౌజ్‌ను నేను హైదరాబాద్ నుంచి తీసుకువచ్చాను.

నమ్మించి నట్టేట ముంచి..

- ఆర్థిక మోసాలకు పాల్పడి ఐపీ పెడుతున్న వ్యాపారులు - కోట్ల రూపాయలతో ఉడాయిస్తున్న వైనం
- దిక్కుతోచని స్థితిలో బాధితులు - యేటా పదుల సంఖ్యలో ఐపీ సంఘటనలు

బెల్లంపల్లి, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): చిట్టీలు, ఫైనాన్స్‌లు, స్కీంలు, అధిక వడ్డీ ఆశ చూపిస్తూ ప్రజల వద్ద డబ్బులు వసూలు చేయడం, కోట్ల రూపాయలతో ఉడాయిస్తున్న సంఘటనలు జిల్లా వ్యాప్తంగా తరుచూ వెలుగులోకి వస్తు న్నాయి. దివాలా తీశామని కోర్టు నుంచి ఐపీ నోటీసులు పంపుతుండడంతో దిక్కుతోచని స్థితిలో ప్రజలు ఆర్థికంగా నిండా మునుగుతున్నారు. యేటా జిల్లాలో పదుల సంఖ్యలో ఐపీ సంఘటనలు చోటుచేసు కుంటున్నాయి. జిల్లాలో చిట్టీలు, ఫైనాన్స్, వెంచర్లలో ప్లాట్లు, ద్విచక్ర వాహనాల షోరూంలు, జువెల్లరీ షాపులు ఉన్నాయి. ఆయా వ్యాపారాల్లో పలు వురు ఏజెంట్లను పెట్టుకుని ప్రజలను నమ్మించి చిట్టీలు, స్కీంలు, ఫైనాన్స్‌లలో చేర్పిస్తున్నారు. ప్రజలు వీరి మాటల్లో పడి చిట్టీలు, స్కీంలలో చేరుతున్నారు. చిట్టీ తీసుకున్న సమయంలో వ్యాపారులే అధిక వడ్డీ ఇస్తామని చెప్పి డబ్బులను తీసుకుం టున్నారు. బంగారం కొనడానికి జువెల్లరీ షాపులకు వెళ్లిన సమ యంలో బంగారం, వెండిలో ఇన్వెస్ట్‌మెంట్ చేస్తామని, అధిక వడ్డీ ఇస్తామని వారి వద్ద నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు.



-ఐపీ పెట్టి ఉడాయిస్తున్న వైనం

ప్రజల నుంచి చిట్టీలు, వడ్డీలు, ఫైనాన్స్ బంగారం, వెంచర్లలో పెట్టుబడులు పెట్టించి పథకం ప్రకారం మోసం చేస్తున్నారు. కోట్ల రూపాయలు వసూలు చేస్తున్న కొందరు వ్యాపారులు డబ్బులను సొంత అవసరాలకు వాడుకుంటున్నారు. మరికొందరు రియల్ వ్యాపారంలో పెట్టి ఆర్జిస్తున్నారు. ఇంకొందరు అధిక వడ్డీలు చెల్లించడం ద్వారా నష్టపోతున్నారు. ముందస్తు పథకం ప్రకారం కోర్టును ఆశ్రయించి ఐపీ తెచ్చు కుంటున్నారు. ఐపీ పెట్టిన వ్యక్తి ఎవరెవరికి డబ్బులు ఇవ్వాలో వారందరికి నోటీసులు పంపిస్తున్నారు.

-ఐపీ అస్త్రంగా...

ఐపీ అంటే ఇన్‌సాల్‌వెన్సీ పిటీషన్.. వ్యాపారంలో నష్టాలు వచ్చినప్పుడు రుణ గ్రహీతలను రక్షించడానికి రూపొందించిన చట్టం. నష్టాల బారిన పడిన వ్యక్తి తాను దివాలా తీసినట్లు ప్రకటించమని కోర్టును ఆశ్రయించి తనకున్న అప్పులు, ఆస్తుల జాబితాను సమర్పించి నష్టాల కారణాలను వివరించి కోర్టు నుంచి రక్షణ పొందే వెస లుబాటును చట్టం కల్పిస్తుంది. ఈ చట్టం ఐపీ మోసగాళ్లకు వరంగా మారింది. వ్యాపారులు ఐపీ పెడుతుండడంతో జిల్లాలో వేల మంది బాధితులు దిక్కుతోచని స్థితిలో పడుతున్నారు. ఐపీ పెట్టిన వ్యక్తిని డబ్బులు ఇవ్వాలని బెదిరించడం, ఇంటి మీదకు వెళ్లి గొడవ చేయడం వంటివి చేయవద్దని చట్టం చెబుతుండడంతో ఐపీ పెట్టిన మోసగాళ్లకు కలిసి వస్తుంది.

- ఇటీవల జరిగిన సంఘటనలు కొన్ని...

- మంచిర్యాల మార్కెట్ రోడ్డులో జువెల్లరీ షాపు యజమాని రూ.12 కోట్ల వరకు వసూలు చేసి ఐపీ పెట్టి ఉడాయించాడు.
- బెల్లంపల్లి పట్టణంలోని ఓ వ్యక్తి ఫైనాన్స్ చిట్టీల పేరుతో రూ.4 కోట్లకు పైగా మోసం చేసి ఐపీ పెట్టి వెళ్లిపోయాడు.
- తాండూర్ మండలంలోని కాసిపేటలో ఇండ్లు కట్టిస్తానని రూ. 3కోట్లకు పైగా వసూలు చేసి ఐపీ పెట్టి అందరికి నోటీసు లు పంపించాడు.
- చెన్నూరు పట్టణంలో ఓవ్యక్తి బైక్, ఇతర వాహనాల కన్సెల్‌టెన్సీ పేరుతో కోటి రూపాయలు మోసం చేసి ఐపీ పెట్టాడు.

ఆధ్యాత్మికం

ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం



విశ్వనాథ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

గర్మిళ్ల, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): ధనుర్మాస ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. మంచిర్యాలలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 16వ తేదీ నుంచి వచ్చే నెల 13వ తేదీ వరకు ధనుర్మాస ఉత్సవాలు ఉంటాయని విశ్వనాథ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకుడు గోవర్ధన పట్టాచార్యులు తెలిపారు. ఉదయం 6.30 గంటలకు సేవాకాలం, ఆరగింపు, తీర్థప్రసాదాల వితరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వచ్చే నెల 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు గోదాదేవి మంజిలి ఉత్సవం, అభిషేకం, ముక్కోటి ఏకాదశి వైకుంఠ ద్వార దర్శనం(ఉత్తర ద్వారం), 13వ తేదీన గోదా రంగనాథ స్వామి వారల కల్యాణం నిర్వహించనున్నట్లు వివరించారు. సోమవారం పూజల్లో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు సతీమణి, ఆలయ అర్చకులు శేషాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

వేలాల గట్టు మల్లన్న గుట్టపై గిరి ప్రదక్షిణ



వేలాల మల్లన్న గుట్టపై గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

జైపూర్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని వేలాల గట్టు మల్లన్న గుట్టపై సోమవారం గిరి ప్రదక్షిణ కార్యక్రమం చేపట్టారు. చిలుకూరి బాలాజీ శివాలయం అర్చకులు సురేష్ ఆత్మారాం మహరాజ్ ఆధ్వర్యంలో ఖచ్చీరు బండపై శివలింగాన్ని ప్రతిష్ఠించారు. 500 మంది భక్తులతో గిరిప్రదక్షిణ చేపట్టారు. అర్చకులు శ్రీకాంత్ శర్మ, కర్ణకంటి రవీందర్, డేగ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

వెండి నాగపడగ బహూకరణ

మందమర్రి మండలానికి చెందిన మాటూరి శివప్రసాద్-సరిత, శివశంకర్-సుష్మ దంపతులు మండలంలోని వేలాల గ్రామంలోని గట్టు మల్లన్న స్వామి దేవాలయానికి 90 తులాల వెండి నాగపడిగను సమర్పించారు. వారు మాట్లాడుతూ, వేలాల గట్టు మల్లన్న స్వామి కోరిన కోరికలు తీరుస్తూ భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తున్నారన్నారు. తమ కోరికలు నెరవేరడంతో మల్లన్నస్వామికి వెండి నాగపడగ చేయించి అలంకరించామన్నారు.

సేవా రత్న అవార్డు అందుకున్న బాలాజీ



అవార్డు అందుకుంటున్న బాలాజీ

బెల్లంపల్లి, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): జనహిత సేవా సమితి గౌరవ సలహాదారు, జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత మురుకూరి బాలాజీ సోమవారం న్యూ ఢిల్లీలో జాతీయసేవా రత్న అవార్డు అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, కమిటీ సభ్యులు ప్రశంసా పత్రం అందుజేశారు. బాలాజీ మాట్లాడుతూ బహుజన సాహిత్య అకాడమీ తమ సేవలను గుర్తించి సేవారత్న అవార్డు అందజేయడం సంతోషంగా ఉందన్నారు అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందని, మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని పేర్కొన్నారు.

రైతులకు విత్తనాల పంపిణీ

జైపూర్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): జాతీయ ఆహార భద్రత మిషన్ ద్వారా రైతులకు 50 శాతం సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ చేశామని మండల వ్యవసాయాధికారి మార్క్‌గ్లాడ్‌సన్ పేర్కొన్నారు. సోమవారం రైతువేదిక వద్ద జేజీఎల్-24423 అనే వరి విత్తన రకాన్ని 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. జైపూర్, మిట్టపల్లి, దుబ్బపల్లి, వెంకట్రావుపల్లి గ్రామాల రైతులకు పంపిణీ చేశామన్నారు. ఏఈవో ప్రణీత, నాయకులు లక్ష్మణ్, రవి, వెంకటేశం, పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తేనే
ధాన్యం పదిలం

- నిల్వలో చీడపీడలతో నష్టం
- తిండి గింజల నిల్వకు ప్రకృతి సిద్ధమైన పద్ధతులు



గుమ్మికి పేడ పూస్తున్న రైతు

నెన్నెల, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతు న్నాయి. రైతులు కొంత ధాన్యాన్ని అమ్ముకొని మరి కొంత తిండి గింజలకు, భవిష్యత్తు అవసరాలు తీర్చుకోవడానికి ధాన్యాన్ని నిలువ చేసుకుంటున్నారు. ధాన్యం నిల్వలో సరైన అవగాహన లేక కొంత నష్టం జరుగుతుంది. ముఖ్యంగా తేమ, పురుగులు, శిలీంద్రాలు, ఎలుకలు, పక్షులు మొదలైన వాటితో నష్టం సంభవిస్తుంది. తుట్టు పురుగు, ముక్కు పురుగు, రంపపు పళ్ల పురుగు, వడ్ల చిలుక, నుసి పురుగు, బియ్యం చిలుకలు ధాన్యాన్ని పాడు చేస్తాయి. సరైన పద్ధతులు పాటిస్తే ధాన్యం నిల్వలో నష్టాలను తగ్గించుకోవచ్చు. నిపుణులు సూచించే ధాన్యం నిల్వ పద్ధతులను పాటిస్తే మంచి ఫలితం ఉంటుంది.

- పంట కోయక ముందే పుచ్చు పురుగు, వడ్ల చిలుక ముక్కు పురుగు వడ్ల గింజలపై గుడ్లు పెట్టి ఉంటాయి. బాగా ఆరబెట్టడం ద్వారా వాటి ప్రభావం తగ్గించుకోవచ్చు.



నిల్వ చేసేందుకు ఆరబోసిన ధాన్యం

- నిల్వ చేసే ముందు గోదాముల్లో ఉండే పగుళ్లను మూసేయాలి.
- ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉంటే పురుగులు, బూజు ఆశిస్తాయి. ధాన్యాన్ని బాగా ఎండబెట్టాలి. 11 నుంచి 12 శాతానికి తేమ మించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- నిల్వ కోసం వీలైనంత వరకు కొత్త గోనే సంచులు వాడాలి. ఒక వేళ పాత గోనె సంచులను వాడితే వాటిపై మలాథియాన్ పురుగు మందును పిచికారి చేసి ఆరబెట్టిన తర్వాత వినియోగించాలి.
- గోదాముల్లో మలాథియాన్ నీరు 1:100 నిష్పత్తిలో కలిపిన ద్రావణాన్ని 200 చదరపు మీటర్లకు 3 లీటర్ల చొప్పున స్ప్రే చేసుకోవాలి.
- నిల్వ చేసిన తర్వాత ప్రతీ నెలకోసారి మలాథియాన్ ద్రావణాన్ని లీటరు నీటికి 10 మిల్లీ లీటర్ల చొప్పున కలిపి నిల్వ ధాన్యం బస్తాలపై పిచికారి చేయాలి.
- గోదాముల్లో బస్తాలను గోడలకు 50 సెంటీమీటర్ల దూరంలో నిల్వ చేయాలి.
- ఎలుకలు రాకుండా ఉండేందుకు గోదాములకు లోహంతో తయారు చేసిన తలుపులను బిగించుకోవాలి.
- గోదాముల తలుపులను మూసీ ఒక టన్ను ధాన్యానికి 3 గ్రాముల అల్యూమీనియం పాస్పైడ్ బిళ్లలు పెట్టి ఊదరపెట్టాలి.
- ఎలుకల నివారణకు విషపు ఎరను (2 గ్రాముల జింక్ ఫాస్పైడ్, 2 గ్రాముల నూనె, 96 గ్రాముల బియ్యం పిండి) ఉపయోగించాలి.
- గుమ్ముల్లో ధాన్యం నిల్వ చేసుకునే వారు ప్రకృతి సిద్ధమైన పద్ధతులను పాటించడం మంచిది.
- వెదురు గుమ్ములలోకి గాలి చొరబడకుండా బయట లోపాల పేడతో అలికి ఆరబెట్టుకోవాలి. ధాన్యం పోసుకున్నాక పైన గడ్డితో కప్పి పేడతో మూసేయాలి.
- వేపనూనె, వేపగింజల పొడి, పసుపు కొమ్ముల పొడి, నూరిన వెల్లుల్లి, ఉసిరి కాయల గింజల పొడి, సీతాఫలం గింజల పొడి మొదలైన వాటిలో ఏదైన ఒక దానిని 200 గ్రాముల చొప్పున 100 కిలోల ధాన్యానికి కలిపితే 6 నెలల వరకు ధాన్యానికి పురుగు పట్టదు.
- కసివింద, ఉత్తరేణి, నేల ఉమ్మెత్త, వేప ఎండిన ఆకులను ధాన్యానికి కలిపితే పురుగు ఆశించదు.

వసతి గృహాన్ని అందుబాటులోకి తీసుకురావాలి

తాండూర్ డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): తాండూర్ మండలంలోని బస్టాండ్ పక్కన ఉన్న షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహ భవనానికి మరమ్మతు చేయించి వినియోగంలోకి తీసుకరావాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, ఎఫ్‌సీఐ మెంబర్ పులుగం తిరుపతి, టీడీపీ మండల ఇన్‌చార్జి దాసరి శ్రీనివాస్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అద్దె భవనంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను పాత ఎస్సీ హాస్టల్ లోనికి తరలించాలన్నారు. నాయకులు మణిరాంసింగ్, పాండే, గైని తిరుపతి, అన్వర్ పాల్గొన్నారు.

మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలి

తాండూర్ డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో జనాభా ప్రాతిపదికన మీ సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలని సోమవారం ప్రజావాణిలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు దుర్గం రామకృష్ణ ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. మీ సేవ అవసరాలకు మండల కేంద్రానికి రావలసి వస్తుందన్నారు. నాయకులు సుభాష్, షేక్ మెమిన్, అలీ షేక్ అహ్మద్, మల్లేష్, వెంకటేష్, మాణిక్‌రావు, శ్రీనివాస్, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
మంగళవారం 17 డిసెంబరు 2024



కాలువలు ఇలా... నీరు పారేదెలా..

- శిథిలావస్థలో 30వ డిస్ట్రిబ్యూటరీ కాలువలు
- సాగు నీరందక రైతులకు ఇబ్బందులు

6



తానిమడుగు 30వ డిస్ట్రిబ్యూటరీ కూలిన సైడ్ వాల్

కంటైనర్ హోమ్స్

రెస్టారెంట్లు, వ్యవసాయ క్షేత్రంలో వినియోగం

ఆధునిక హంగులతో.. అన్ని వసతులతో

7



రేషన్ కార్డుల జారీకి మార్గం సుగమం



- మంత్రి ఉత్తమ్‌కుమార్ ప్రకటనతో లైన్ క్లియర్
- సంక్రాంతి నుంచి ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు
- కార్డులు లేక ఇంతకాలం ప్రభుత్వ పథకాలకు దూరం
- జిల్లాలో 15వేల పై చిలుకు దరఖాస్తులు పెండింగ్

మంచిర్యాల, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): కొత్త రేషన్ కార్డుల జారీకి ఎట్టకేలకు మార్గం సుగమమైంది. రేషన్ కార్డుల కోసం రాష్ట్రంలో లక్షలాది మంది ఎదురు చూస్తున్నారు. చాలా ఏళ్లుగా రాష్ట్రంలో రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదు. దీంతో కుటుంబాలు వేరు పడిన వారితో పాటు కొత్తగా వివాహం చేసుకున్న వారు రేషన్ కార్డులు ఎప్పుడెప్పుడు జారీ చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో అమలయ్యే ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు లింక్ ఉండటంతో ఆశావహులు వీటి కోసం నిరీక్షిస్తున్నారు. ఈ తరుణంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్డుల జారీపై కీలక ప్రకటన చేశారు. త్వరలో ఈ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, సంక్రాంతి పండుగ నుంచి రేషన్ కార్డుల మంజూరు మొదలవు తుందని ప్రకటించారు. రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం కూడా అర్హులకు అందిస్తామని అసెంబ్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ ప్రకటించడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

నిలిచిపోయిన రేషన్‌కార్డుల జారీ

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 వరకు రేషన్ కార్డులను జారీ చేసింది. 2018 డిసెంబరులో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల అనంతరం మళ్లీ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసింది. కార్డుల కోసం అనేక మంది దరఖాస్తు చేసుకోగా వాటిని 2022లో పరిశీలించి, అందులో అర్హులైన వారికి కొత్త కార్డులను జారీ చేశారు. ఆ తరువాత వెబ్‌సైట్‌ను మూసివేసిన ప్రభుత్వం మళ్లీ రేషన్‌కార్డులు ఇవ్వలేదు.

ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీ పథకాలతో పాటు కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. 2023 డిసెంబరు 9వ తేదీ నుంచి ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, చేయూత పథకంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు వైద్య చికిత్సలు అందించే కార్యక్ర మాన్ని ప్రారం భించారు. పలు పథకాలు అమలు చేసేందుకు ప్రజాపాలన గ్రామ, వార్డు సభల్లో ఐదు గ్యారంటీ పథకాలు వర్తింప జేసేందుకు స్వీకరించిన దరఖాస్తులతోపాటు, కొత్త రేషన్ కార్డుల కోసం అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. వీటితోపాటు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా రేషన్ కార్డుల జారీకి మోక్షం కలగలేదు.

మిగతా 7వ పేజీలో..

ప్రభుత్వ నిధులు కాజేసిన హెచ్‌ఎంకు జైలు, జరిమానా

కాసిపేట, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిధులు కాజేసిన హెచ్‌ఎంకు ఏడాది జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ బెల్లంపల్లి జేఎఫ్‌సీఎం మేజిస్ట్రేట్ ముకేశ్ తీర్పు ఇచ్చినట్లు ఎస్‌హెచ్‌ఓ ఆంజనేయులు తెలిపారు. కాసిపేట మండలంలోని రేగులగూడ ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న రొడ్డ గోపాల్ తేదీ: 29-09-2013 రోజున 46 మంది విద్యార్థులు మాత్రమే పాఠశాలకు హాజరు కాగా, 136 మంది హాజరైనట్లు తప్పుడు హాజరు వేసి ఆ పిల్లల పేరుపై వచ్చే డబ్బులను కాజేశాడు. ఈ విషయంలో ఉట్నూర్ ఐటీడీఏ పీవో నివాస్ ఫిర్యాదు మేరకు దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. విచారణ అనంతరం ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ ఆంజనేయులు, కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ కోర్టులో సాక్ష్య లను ప్రవేశపెట్టగా, రొడ్డ గోపాల్ నేరం రుజువు కావడంతో నిందితుడికి ఏడాది సాధారణ జైలు శిక్ష, వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ముకేశ్ తీర్పు చెప్పినట్లు దేవాపూర్ ఎస్‌హెచ్‌ఓ ఆంజనేయులు వివరించారు.



పేదలను పట్టించుకోని ప్రభుత్వాలు



ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న ఎంసీపీఐయూ నాయకులు

బెల్లంపల్లి, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మారుతున్నా పేదల బతుకులు మారడం లేదని ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి వెంకటేష్‌లు అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు దాసోహం అవుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ కార్మికుల సంఖ్యను తగ్గిస్తుందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా పేదల బతుకులు మారక పోవడం సిగ్గుచేటన్నారు. పేదల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలే తప్ప కార్పొరేట్ రంగాల అభివృద్ధికి కృషి చేయడం సమంజ సం కాదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మిక చట్టాలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.రాహుల్, రాజు, పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

నస్పూర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో పని చేస్తున్న డే, నైట్ వాచ్‌మన్స్, కుక్స్ కామాటీ, అవుట్ సోర్సింగ్ వర్కర్ల పెండింగ్‌లో ఉన్న ఆరు మాసాల వేతనాలు చెల్లించాలని సోమవారం కలెక్టరేట్ ఎదుట ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. బ్రహ్మానందం మాట్లాడుతూ ఆరు మాసాలుగా వర్కర్లకు వేతనాలు అందడంలేదన్నారు. బడ్జెట్ విడుదల, బిల్లు ట్రెజరీ వెళ్ళడం, కాంట్రాక్టర్‌కు ఎప్పుడు చేరుతాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. నేరుగా వర్కర్ల ఖాతాల్లోకి జీతాలు అందే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ప్రతీ నెల 5వ తేదీలోగా వర్కర్లకు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. శ్రీకాంత్, అరుణ, వెంకటేశ్, సంతోష్, విజయ్, రాజన్న, సునిత, ప్రమీల, స్వర్ణలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి



నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

బెల్లంపల్లి, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సోమవారం బాలుర వసతి గృహం ఎదుట విద్యార్థి సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఉన్నత చదువులకు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుంటే నిరసనలు చేపడతామన్నారు. నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, చేరాల వంశీ, తిరుపతి, నరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

బెల్లంపల్లి, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం అంకుష గ్రామంలో బీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. వచ్చే నెల 5, 6, 7 తేదీల్లో హైదరాబాద్‌లో జాతీయ మహాసభలను నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని సూచించారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ, కుల వివక్ష నిర్మూలనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాయకులు దాగం మల్లేష్, పోచన్న, వెంకటస్వామి, గోపి, మొగిళి పాల్గొన్నారు.

దరఖాస్తుదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి): దరఖాస్తుదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణిలో భాగంగా మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్డీవోలు శ్రీనివాస్‌రావు, హరికృష్ణతో కలిసి అర్జీలు స్వీకరించారు. 1993లో బెల్లంపల్లిలో నిర్మించుకున్న టీడీపీ కార్యాలయాన్ని కొందరు ఆక్రమించుకున్నారని ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు మణి రామ్‌సింగ్ ఫిర్యాదు చేశారు. పక్షవాతంతో బాధపడుతున్నానని, కుటుంబ పోషణ కష్టంగా ఉందని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని శ్రీరాంపూర్ చెందిన బొద్దుల రాజయ్య అర్జీ ఇచ్చాడు. కోటపల్లి మండలంలోని పారుపల్లి-లింగన్నపేట గ్రామాల మధ్య నిర్మించిన వంతెనకు ఇరువైపులా ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగల కారణంగా ప్రయాణికులకు బస్సు సౌకర్యం లేకపోవడంతో పాటు పత్తి, ధాన్యం, గడ్డి తరలించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తీగలను తొలగించాలని కోటపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు మంత్రి రామయ్య వినతిపత్రం అందించారు. దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలి

మంచిర్యాల కలెక్టరేట్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ చాంబర్‌లో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, మంచిర్యాల సీడీపీవో విజయలక్ష్మీతో కలిసి చిన్నారులకు ఏకరూప దుస్తులు అందించారు. అనంతరం మాట్లాడతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో 319 అంగన్‌వాడీ కేంద్రాల్లో 1,810 మంది బాల బాలికలు, 1,827 మంది బాలురు ఉన్నారన్నారు. ప్రభుత్వం రెండు దశల్లో రెండు రకాల దుస్తులను 2 జతల చొప్పున అందించేందుకు ఎరుపు, తెలుపు, నీలం రంగు గల క్లాత్ అందించిందని తెలిపారు. బాల, బాలికలకు దుస్తులు తయారు చేసి అందిస్తామని చెప్పారు.



యూనిఫాంలు అందిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

పోలీసులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలి



నెన్నెల పోలీస్ సిబ్బందితో మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్, డీసీపీ భాస్కర్

నెన్నెల, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): పోలీసులు గ్రామీణ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. ప్రజల సహకారంతోనే శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. నెన్నెల పోలీస్‌స్టేషన్‌ను సోమవారం డీసీపీ భాస్కర్‌తో కలిసి పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులు, మావోయిస్టుల ప్రభావం, వారి కుటుంబ సభ్యుల పరిస్థితులు, సానుభూతిపరుల గురించి ఆరా తీశారు. ఎక్కువగా జరుగుతున్న నేరాలు, రౌడి షీటర్లు, సస్పెక్ట్ షీట్ల వివరాలను ఎస్సై ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సలహాలు, సూచనలిచ్చారు. ప్రతి గ్రామాన్ని తప్పకుండా సందర్శించాలని, పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలన్నారు. సమస్య తీవ్రతను బట్టి ఆయా శాఖల అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, సజావుగా ఎన్నికలు జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. విజుబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఉన్నారు.

బెల్లంపల్లి హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించిన సీపీ

బెల్లంపల్లి, (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి హెడ్‌క్వార్టర్స్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, డీసీపీ భాస్కర్‌లు సందర్శించారు. ఆర్మడ్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి హెడ్ క్వార్టర్స్, ఆర్ఐ ఆఫీసలను పరిశీలించారు. సిబ్బంది, డ్యూటీల వివరాలు తెలుసుకున్నారు. హెడ్‌క్వార్టర్స్ ఎప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఐపీఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఆర్ఐ శ్రీనివాస్, సంపత్‌లు పాల్గొన్నారు.



బెల్లంపల్లిలో హెడ్ క్వార్టర్స్‌ను పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాస్

నేటి నుంచి సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు

మంచిర్యాల కలెక్టరేట్, డిసెంబరు 16(ఆంధ్రజ్యోతి) : సీఎం కప్-2024 జిల్లా స్థాయి క్రీడా పోటీలు మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు జిల్లా యువజనులు, క్రీడల అధికారి కీర్తి రాజ్‌వీరు ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం నుంచి ఉదయం 10.30 గంటలకు పోటీలు ప్రారంభమవు తాయన్నారు. 17న వాలీబాల్, బాస్కెట్‌బాల్, నెట్‌బాల్, యోగా, 18న కబడ్డీ, బాక్సింగ్, తైక్వాండో, కిక్‌బాక్సింగ్, 19న ఉషోదయ ఉన్నత పాఠశాలలో ఖోఖో, రెజ్లింగ్, బేస్‌బాల్, చెస్, సెవెన్‌హిల్స్ పాఠశాలలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ పోటీలు జరుగుతాయన్నారు. 20న కరాటే, జూడో, హ్యాండ్‌బాల్, ఉషూ, 21న హైటెక్ సిటీలో బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, అత్యాపత్యా, టేబుల్ టెన్నిస్, ఇతర క్రీడాంశాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని 16 మండలాలు, 7 మున్సిపాలిటీల క్రీడాకారులు దాదాపు 3 వేల మంది పాల్గొంటున్నారని, ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు



అభ్యర్థులను తనిఖీ చేస్తున్న ఏసీపీ రవీందర్

మంచిర్యాల కలెక్టరేట్, డిసెంబర్ 16(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. గ్రూప్-2 పరీక్షకు మొత్తం 14,951 మంది అభ్యర్థులకుగాను 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సెషన్‌ను ఉదయం 9 గంటల నుంచి రెండో సెషన్‌ను మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహించారు. పరీక్షకు నిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతించలేదు. ఉదయం పరీక్షకు 7301 (48.84 శాతం) మంది అభ్యర్థులు, మధ్యాహ్నం పరీక్షకు 7293 (48.78 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించడంతో కలెక్టర్ కుమార్ అధికారులను అభినందించారు.

మందమర్రి టౌన్, (ఆంధ్రజ్యోతి) : గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఏసీపీ రవిందర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని పరీక్ష కేంద్రాలను ఆయన సందర్శించారు. విద్యార్థులను తనిఖీ చేశారు. సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కార్మికుల ప్రదర్శనలు



ఒగ్గు కళాకారుల ప్రదర్శన

శ్రీరాంపూర్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): సింగరేణి రక్షణ పక్షోత్సవాలలో భాగంగా శ్రీరాంపూర్‌లోని ఆర్‌కే 6 గనిపై సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఉద్యోగులకు రక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులు బతుకమ్మ ఆడారు. అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం ఒగ్గు కళాకారులు ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్మికులు హెల్మెట్ ధరించడం, బొగ్గు గనిలో ప్రమాదాలను నివారణపై నాటికలు ప్రదర్శించారు. కళాకారులకు బహుమతులు అందించారు.



బతుకమ్మలతో స్వాగతం